TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 09 మంగళవారం, ఫిబ్రవరి 03, 2026, పేజీలు - 6 వెల: 4/-

# హైదరాబాద్ టు బెంగళూరు ఇక కేవలం 2 గంటల్లోనే!



**హైదరాబాద్ :**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య నిర్మించనున్న హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టుతో.. మూడు రాష్ట్రల మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం బాగా డెవలప్ అవుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు, ప్రాజెక్టులకు సంబంధించి కీలక విషయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాతో పంచుకున్నారు. ఈ 2026-27 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వేల కోసం ఏకంగా రూ.5,454 కోట్లు కేటాయించినట్లు వెల్లడిం చారు. ఈ హైస్పీడ్ రైళ్ల ప్రాజెక్టు.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు.కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో అశ్వినీ వైష్ణవ్ వర్చువల్ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో తాజాగా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, ఆయా రాష్ట్రాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై వివరాలను వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5454 కోట్లు రైల్వేలకు కేటాయించినట్లు తెలిపారు.హైదరాబాద్ నుంచి ప్రముఖ నగరాలైన చెన్నై, పుణె, బెంగళూరులకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడించారు. ఈ రైళ్లు అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే వెళ్లవచ్చని తెలిపారు. అదే హైదరాబాద్ నుంచి పుణెకు 1.55 గంటల్లోనే.. హైదరాబాద్ నుంచి చెన్నైకి 2.55 గంటల్లో వెళ్లొచ్చని తెలిపారు. ఈ హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై దూసుకెళ్తాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు.ఇక ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.10,134 కోట్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని చెప్పారు. చెన్నై-హైదరాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్.. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇప్పటికే ఏపీ 100 శాతం ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని స్పష్టం చేశారు.అదే సమయంలో ఈ బడ్జెట్‌లో తమిళనాడుకు రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు. దక్షిణ భారత నగరాలను కలిపే హైదరాబాద్-చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ డైమండ్ కారిడార్ ప్రాజెక్టును నిర్మించే ప్రతిపాదన ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు.. కర్ణాటక రాష్ట్రానికి రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.

# కేంద్ర బడ్జెట్‌పై తుమ్మల ఫైర్

## తెలంగాణకు తీరని అన్యాయం



**హైదరాబాద్ :**తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర బడ్జెట్--2026పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా మన రైతన్నలకు ఎంతో అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్న కోట్లాది మంది ఆశలపై కేంద్రం నీళ్లు చల్లిందని, రాష్ట్రం చేసిన విజ్ఞప్తులను పూర్తిగా పక్కన పెట్టేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల పరిస్థితిపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాల నుండి వచ్చే నూనెలపై దిగుమతి సుంకం పెంచాలని మనం ఎన్నిసార్లు అడిగినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. దీనివల్ల మన దేశీయ రైతులకు నష్టం జరుగుతుందని, విదేశీ దిగుమతులకే కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. అలాగే, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పసుపు బోర్డుకు నిధులు కేటాయించకపోవడం, పసుపును విలువైన పంటగా గుర్తించకపోవడం మన పసుపు రైతులకు పెద్ద దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.కొబ్బరి సాగు చేసే రైతుల కోసం కోకనట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్న హామీ కూడా ఈ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదని మంత్రి గుర్తు చేశారు. మరోవైపు ఎరువుల ధరలు పెరిగే అవకాశం ఉండటం రైతులకు మరింత భారంగా మారనుందని ఆయన ఆందోళన చెందారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నా, వాటిని తగ్గించే ఒక్క నిర్ణయం కూడా ఈ బడ్జెట్‌లో లేకపోవడం గమనార్హం.అన్నిటికంటే ముఖ్యంగా, రైతులకు భరోసా ఇచ్చే కనీస మద్దతు ధర (మీూ) కు చట్టబద్ధమైన హక్కు కల్పించడంలో కేంద్రం మరోసారి విఫలమైందని తుమ్మల అన్నారు. ధరల స్థిరీకరణ కోసం ఎలాంటి నిధులు ఇవ్వలేదని, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాటలు కేవలం పేపర్లకే పరిమితమయ్యాయని విమర్శించారు. కేవలం టెక్నాలజీ,ు× గురించి మాట్లాడితే సరిపోదని, రైతుకు కావాల్సింది పంటకు సరైన ధర మరియు మార్కెట్ భరోసా అని ఆయన స్పష్టం చేశారు. మొత్తానికి ఈ బడ్జెట్ తెలంగాణ రైతాంగానికి తీరని నిరాశను మిగిల్చిందని ఆయన తేల్చి చెప్పారు.

# తాడిచర్ల-1 బొగ్గు గనిని తెలంగాణకే కేటాయించాం



**హైదరాబాద్ :**తెలంగాణలోని తాడిచర్ల-1 బొగ్గు గని కేటాయింపులపై నెలకొన్న సందిగ్ధతకు కేంద్ర ప్రభుత్వం తెరదించింది. ఈ గనిని ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి రాజ్యసభలో అధికారికంగా ప్రకటించారు. 2015 ఆగస్టు 31వ తేదీనే ఈ కేటాయింపులు జరిగాయని, ఇందులో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు.బొగ్గు గనుల కేటాయింపు ప్రక్రియలో వచ్చిన మార్పుల గురించి వివరిస్తూ.. 2019లో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం 2020 జూన్ నుండి కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. సాధారణంగా వ్యాపార అవసరాల కోసం ఉపయోగించే బొగ్గు గనులను కేవలం వేలం ద్వారానే కేటాయించాలని ఆ కమిటీ సూచించిందని చెప్పారు. అయితే, కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నేరుగా కేటాయింపులు చేసే అధికారం ఉంటుందని ఆయన వెల్లడించారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు మంత్రి కిషన్ రెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో తాడిచర్ల-2 గని గురించి కూడా ఆయన కీలక సమాచారం అందించారు. తాడిచర్ల-1 తెలంగాణకు కేటాయించినప్పటికీ, తాడిచర్ల-2 బొగ్గు గనిని మాత్రం ఇప్పటివరకు ఎవరికీ కేటాయించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రంలోని విద్యుత్ ప్రాజెక్టులకు బొగ్గు సరఫరా విషయంలో కొంత స్పష్టత వచ్చినట్లయింది.

## సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు



**హైదరాబాద్ :**ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి కాకముందే.. అది అక్రమం అని సజ్జనార్ ప్రకటించడం చట్ట విరుద్ధం అని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ సీపీ, సిట్ చీఫ్ అయిన సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. పోలీసుల పని దర్యాప్తు మాత్రమేనని, తీర్పులు ఇవ్వడం కాదని హరీష్ రావు హితవు పలికారు .ఫోన్ ట్యాపింగ్ అక్రమమా, సక్రమమా అనేది న్యాయస్థానం నిర్ణయిస్తు ందని, ముందే తీర్పు ఇచ్చే అధికారం సిట్ చీఫ్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు సిట్ చీఫ్ హోదాలో ఉన్న సజ్జనార్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను కనీసం ప్రతిపక్ష నేతగా కూడా సజ్జనార్ గుర్తించడం లేదన్నారు. సిట్ చీఫ్ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారని, అలాంటి పనులు చేయడం మానుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ రెండేళ్లలో ఏం చేసిందో చెప్పాలి



**హైదరాబాద్, ఫిబ్రవరి 02:** రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. సోమవారం హైదరాబాద్‌లోని హోటల్ పీపుల్స్ ప్లాజాలో 'బూటకపు హామీలు - మోసపూరిత వాగ్దానాలు' అంటూ కాంగ్రెస్ అరాచక, అవినీతి పాలనపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు ఛార్జ్‌షీట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు, సేవ్ తెలంగాణ, ఓట్ బీజేపీ థీమ్‌తో ఈ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశామన్నారు. గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఓట్లు దండుకున్నదే కానీ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వలేని పరిస్థితుల్లో రేవంత్ ప్రభుత్వం ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని.. కానీ నేటికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం కింద వేల కోట్ల రూపాయిల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ సంపూర్తిగా అమలు కాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయని.. తద్వారా లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు. షో పుటప్ తప్ప.. రాష్ట్రంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు లేదంటూ రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఓట్ల కలెక్షన్ల కోసమే ఇందిరమ్మ ఇళ్లు అంటూ ఎద్దేవా చేశారు. మున్సిపాలిటీలకు చేసిందేమిటో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన నిలదీశారు.7 మున్సిపల్ కార్పొరేషన్లలో టాక్సీల పేరు మీద భారీ కుంభకోణం జరుగుతోందని విమర్శించారు. దీనిలో రూ. 250 కోట్లకుపైగా కుంభకోణం జరిగిందని వివరించారు. మున్సిపాలిటీలకు వచ్చే నిధుల్లో ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నవేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని.. నిత్యం రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్రైమ్ విపరీతంగా పెరిగిపోయిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందన్నారు. డ్రగ్స్‌కు కేంద్రంగా తెలంగాణ మారిపోయిందంటూ మండిపడ్డారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి సహా 33 మందిపై కేసు



**హైదరాబాద్ :**మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు వెలుగు చూస్తున్నాయి. ఒకవైపు పార్టీలన్నీ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతుండగా, మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ కూడా దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ఆదివారం కీలక పరిణామం చోటు చేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసి విచారించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల మధ్య తెలంగాణ పోలీసులు బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహా మరో 33 మందిపై కేసు నమోదు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టింది.అయితే పోలీసులు బీఆర్ఎస్ నేతలను అడ్డుకునే క్రమంలో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీఆర్ఎస్ నేతలు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలు తలెత్తాయి. తమ విధి నిర్వహణకు అడ్డు రావడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు గాను పోలీసులు బీఆర్ఎస్ నేతలపై కేసు నమోదు చేశారు.ముఖ్యంగా పోలీసులతో వాగ్వాదానికి దిగిన నేపథ్యంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు మరో 33 మంది నేతలపై మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వీరిపై బీఎన్ఎస్ (దీచీూ) సెక్షన్లు 189(2), 223, 126(2), 132 తీ/ష 190 కింద అధికారులు కేసులు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అమల్లో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించి, ముందస్తు అనుమతి లేకుండా నిరసనలు చేపట్టినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ పరిణామం స్థానిక రాజకీయాల్లో మరియు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తించింది.

## మీరు దర్యాప్తు బృందానికి చీఫ్ అనే సంగతి

# గుర్తుచేసుకోండి

### - సిట్ చీఫ్ సజ్జనార్‌కు కేటీఆర్ హితవు



**హైదరాబాద్ :**చట్టవిరుద్ధమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రశ్నించడం ముగిసింది' అని ఆదివారం రాత్రి సిట్ చీఫ్ సజ్జనార్ ప్రకటించడం వివాదాస్పదం అయ్యింది. సజ్జనార్ తీరును ఇప్పటికే మాజీ మంత్రి హరీష్‌రావు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా సజ్జనార్ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తంచేశారు.'కమిషనర్‌గారూ (సజ్జనార్‌ను ఉద్దేశించి) మీరే న్యాయమూర్తిగా, జ్యూరీగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లుగా కనబడుతున్నారు. దయచేసి మీరు దర్యాప్తు బృందానికి చైర్మన్‌గా ఉన్నారనే విషయాన్ని గుర్తుచేసుకోండి. ఫోన్ ట్యాపింగ్ కేసు చట్టవిరుద్ధమా, చట్టబద్ధమా..? అనేది చట్టపరంగా కోర్టు ద్వారా నిరూపణ కావాల్సి ఉంది' అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు.'ఇలాంటి తీవ్ర అభ్యంతరకరమైన ప్రకటనలను గౌరవ కోర్టులు పరిగణలోకి తీసుకుంటాయని, అందుకు తగిన చర్యలు తీసుకుంటాయని నేను ఆశిస్తున్నా' అంటూ ముగించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు కేసీఆర్‌ను ఆదివారం నందినగర్‌లోని ఆయన నివాసంలో ఐదు గంటలపాటు విచారించారు. విచారణ ముగిసిన అనంతరం ప్రకటన చేస్తూ సజ్జనార్.. 'ఇల్లీగల్ ఫోన్ ట్యాపింగ్ కేసు' అని వ్యాఖ్యానించారు.

## వైసీపీ చర్యలపై అప్రమత్తంగా ఉండండి

# సీనియర్ మంత్రుల హెచ్చరిక



**అమరావతి, ఫిబ్రవరి 2:** కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలతో టీడీపీ సీనియర్ నేతలు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ రావు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని వైసీపీ(జ్రూ) ప్లాన్ చేస్తోందని.. అందుకే ఆ పార్టీ నేతలు బూతు పురాణం ఎంచుకున్నారని మంత్రులు తెలిపారు. వారి ట్రాప్‌లో పడొద్దని టీడీపీ నేతలకు సూచించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా వైసీపీని చీదరించుకుంటున్నారన్నారు. 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని.. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వారు తెలిపారు.ఇటీవల కాలంలో వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని సీనియర్ మంత్రులు తెలిపారు. రెండు రోజులుగా జరిగిన సంఘటనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ ఇలా చేయడం వల్లే 2024లో ప్రజలు వారికి అధికారం లేకుండా చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

# దేశం అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగేలా బడ్జెట్

**- భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్.**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** ప్రపంచంలోనే అతిపెద్ద శక్తిగా భారత్ ఎదిగేందుకు ప్రస్తుత కేంద్ర బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందని భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆదివారం పార్లమెంట్ లో భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఓ మహిళ తొమ్మిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం గొప్ప విషయమని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను ఆయన అభివర్ణించారు. 2014-15 లో రూ.2 లక్షల కోట్లు ఉన్న మూలధన వ్యయాన్ని నేడు రూ.12.2 లక్షల కోట్లకు పెంచారని తెలిపారు. ప్రపంచం ఎన్ని సవాళ్లు విసురుతున్న ఆర్థిక క్రమశిక్షణతో 7 శాతం జీడీపీ వృద్ధితో యువశక్తి వికసిత్ భారత్ 2047 దిశగా దూసుకెళ్తుందని తెలిపారు. ప్రజలు కోరుకునే గ్రోయింగ్ ఎకనామిని బడ్జెట్ ప్రతిబింబింప చేస్తుందన్నారు. కేంద్రం బడ్జెట్లో విద్య,వైద్యం, వ్యవసాయం మౌలిక సదుపాయాల రంగాలకు నిధులు కేటాయింపు బాగుందని అదేవిధంగా రాష్ట్రంలోని మరిన్ని మార్గాలలో హై స్పీడ్ రైల్వే కారిడార్ నిర్మాణం పర్యాటక ప్రాంతాలకు మహర్దశనిస్తుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల మందులకు ధరలు తగ్గించడం శుభపరిణామమని, సామాన్యులకు ఇన్ కం టాక్స్ ఫైలింగ్ సులభం చేయడంతో పాటు స్వయంగా చేసుకోవడానికి వీలు కల్పించడం,మహిళలకు 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. మొత్తానికి దేశాన్ని విశ్వ గురువుగా మలిచే లక్ష్యంతో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం హర్ష నియమన్నారు.

# చదువుకో తెలంగాణ ,బాగా చదవండి







**(డోర్నకల్ ).** ( ) తెలంగాణా రాష్ట్రం లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి... వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు మిషన్ 10 త్ క్లాస్ పేరు తో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది. 10 వ తరగతి లో రాష్ట్రం లో ప్రథమ స్థానం లో ఉత్తీర్ణులైన వారికి 5 లక్షల రూపాయలు , ద్వితీయ స్థానం లో ఉత్తీర్ణులైన వారికి 3 లక్షల రూపాయలు, జిల్లా లో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన వారికి 2 లక్షల రూపాయలు,నియోజకవర్గం లో ప్రథమ స్థానం లో ఉత్తీర్ణులైన వారికి 1 లక్ష రూపాయలు , మండలం లో ప్రథమ స్థానం లో ఉత్తీర్ణులైన వారికి 10 వేల రూపాయలు నజరానా ప్రకటించింది... ఈ విషయాన్ని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలు , ఎస్సీ ,ఎస్టీ , బీసీ గురుకుల విద్యాలయాలు , మైనార్టీ విద్యాసంస్థలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు ప్రతి విద్యా సంస్థ లో తిరుగుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీరు బాగా చదువుకొని మొదటి స్థానంలో ఉత్తీర్ణులు అయి శ్రీరామ్ ఇన్సూరెన్స్ ప్రకటించిన బహుమతులను అందుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బహుమతులు అనుకోవడం తో పాటు భవిష్యత్తులో విద్యా రంగంలో బాగా రాణిస్తారని , సమాజం లో ఉన్నత స్థానానికి ఎదుగుతారని
అవకాశాన్ని విద్యార్థులందరూ ఉపయోగించ ుకోవాలని కోరారు

# లోతువాగులోని పలు సమస్యలపై కలెక్టర్ కు వినతి: లోతు వాగు సర్పంచ్ ఈసం కళ్యాణి



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవిపల్లి మండలం లోని లోతువాగు గ్రామపంచాయతీ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణి ఆధ్వర్యంలో పోడు భూములకు పట్టాలు, మోకాళ్ళ గుంపు, పడిగ గుంపు, గ్రామాలలో నివసించే ప్రజలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలని, నూతనంగా అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించాలని, నూతన పంచాయతీ కార్యాలయాన్ని త్వరగా నిర్మాణం చేపట్టేలా చూడాలని, మాదిగ పోలు రోడ్డు నిర్మాణం, పంచాయితీలో అవసరమైన చోట్ల కరెంటు స్తంభాల ఏర్పాటు,పలు సమస్యలపై కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వగా సానుకూలంగా స్పందించి.. త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోతువాగు ఉపసర్పంచ్ పాషా,పంచాయతీ కార్యదర్శి తుమ్మల వెంకట్, సిపిఐ నాయకులు ఈసం రాములు,పడిగ ప్రశాంత్, మల్లూరి రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బఫర్ జోన్‌లో యథేచ్ఛగా నిర్మాణాలు

**- ఇరిగేషన్ హెచ్చరికలకూ లెక్కచేయని యజమానులు**

**- అనుమతులు ఎలా వచ్చాయి? ఇచ్చిన అధికారులెవరు?**





**మన మహతి న్యూస్ / మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం ఫిబ్రవరి 2 ప్రతినిధి:** ఘట్‌కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లి సూర్యనగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సర్వే నెంబర్ 393, ప్లాట్ నెంబర్ 53 పరిధి స్పష్టమైన బఫర్ జోన్ అని ఇరిగేషన్ శాఖ తేల్చినప్పటికీ అక్కడ ఇంటి నిర్మాణాలు ఆగకపోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ స్థలం బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని స్పష్టంగా పేర్కొంటూ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినా, నిర్మాణాలు మాత్రం నిర్భయంగా కొనసాగుతున్నాయి. బఫర్ జోన్‌లో ఎటువంటి శాశ్వత నిర్మాణాలకు అనుమతులు ఉండవని నిబంధనలు స్పష్టం చేస్తున్నా, "మున్సిపాలిటీ నుంచి అనుమతులు ఉన్నాయి" అంటూ యజమాని నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం.

ఇక్కడే కీలక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బఫర్ జోన్‌లో ఇంటి నిర్మాణానికి మున్సిపాలిటీ అనుమతులు ఎలా జారీయ్యాయి? అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరు? ఇరిగేషన్ శాఖ బఫర్ జోన్ అని అధికారికంగా తేల్చిన తర్వాత కూడా ఎందుకు నిర్మాణాలు నిలిపివేయడం లేదు? స్థానికుల కథనం ప్రకారం, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతు న్న ఈ నిర్మాణాల వల్ల భవిష్యత్తులో వరదల ప్రమాదం, డ్రెయినేజ్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బఫర్ జోన్ ఉద్దేశమే సహజ జలప్రవాహాలను కాపాడటమని, అలాంటి ప్రాంతాల్లో నిర్మాణాలు అనుమతిస్తే ప్రజల భద్రతకే ముప్పు ఏర్పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ఒకవైపు బఫర్ జోన్ అని చెబుతుండగా, మున్సిపాలిటీ అనుమతుల పేరుతో నిర్మాణాలు కొనసాగడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా? లేక లోపాయికారీ వ్యవహారాలా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, అక్రమ అనుమతులపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బఫర్ జోన్ పరిరక్షణలో అధికారుల వైఫల్యం ప్రజాప్రయో జనాలకు విరుద్ధంగా మారుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖలు సమన్వయంతో స్పందించి, అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మున్యాతండ--దూదియాతండలో నూతన అంగన్వాడి భవనం పూర్తి

**- సామాజిక సేవకులు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో నిర్మాణం.**




**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం మున్యాతండ--దూదియా తండ గ్రామ పంచాయతీ పరిధిలో నూతన అంగన్వాడి భవనం పునరి ్నర్మాణం విజయవంతంగా పూర్తయి ంది. సామాజిక సేవకులు రూప్లా నాయక్ ఆధ్వర్యంలో ఈ నిర్మాణం చేపట్టారు. గ్రామంలోని చిన్నారులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో ప్రాథమిక విద్య, పోషణ, సంరక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ భవనం నిర్మించబడింది. గతంలో సౌకర్యాల లేమితో కొనసాగిన అంగన్వాడి కేంద్రానికి ఇప్పుడు సొంత భవనం లభించడం గ్రామాభివృద్ధిలో కీలక ఘట్టంగా నిలిచింది. నూతన భవన ప్రారంభోత్సవం త్వరలో జరగనుంది. ఈ సేవా కార్యక్రమానికి ప్రధాన దాతలుగా పుసులోరి బ్రదర్స్ ముందుకు వచ్చారు. అమెరికాలో నివాసముంటున నాగేశ్వరరావు--మమత, ప్రేమ్ కుమార్--లక్ష్మి మరియు రామ్ మోహన్ రావు (భారత్) ఉన్నారు. తమ తల్లిదండ్రులు వీరయ్య--సుశీలమ్మల స్మారకార్థం ఈ సేవను సమర్పించడం విశేషం. ఈ అంగన్వాడి భవనం ద్వారా చిన్నారులకు మెరుగైన పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలు అందనున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులకు బి ఫామ్. అందజేత



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మున్సిపల్ ఎన్నికల్లో విజయమే పరమావధి గా కార్యకర్తలు పని చేయాలన్నారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. మక్తల్ నియోజకవర్గం అమరచింత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు మంత్రి బి.ఫామ్ లు అందజేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా అమరచింత లో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సీ. సీ రోడ్లు, డ్రైనేజీ లు, మినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆక్వా కల్చర్ లు అమరచింత కు వచ్చాయని వెల్లడించారు. మహిళలకు ఫ్రీ బస్సు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్ టీ సీ అద్దె బస్సుల నిర్వహణ, పెట్రోల్ బంక్ లు లాంటి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొంచిందన్నారు. ఇవే కాకుండా పార్టీలకతీతంగా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం ఇస్తున్నామని గుర్తు చేశారు. గత పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన విధంగానే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా కార్యకర్తలు సమష్టి గా పనిచేసి అమరచింత మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురావేయాలన్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి భవిష్యత్తులో పదవులు తప్పకుండా వస్తాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేనా రెడ్డి, టీ.పీ.సీ.సీ కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**- మండల విద్యాధికారి కాజా అమరుద్దీన్**

**ఏం ఈ ఓ.సమ్మె నోటీస్ అందజేత**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**ు

ీ ఐటీయూ జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మక్తల్ పట్టణ కేంద్రంలో సోమవారం మండల విద్యాధికారి ఏం ఈ ఓ మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు . మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక, విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక పట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21 న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు పెంచాలని, మిడ్ డే మిల్స్ వర్కర్స్ ఎగ్గు రేట్లు పెంచాలని తదితర డిమాండ్లపై కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో దేశవుత సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలుకై ఫిబ్రవరి 12న పోరుబాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవిత, రాజమ్మ, అమీనా, అభిబి, ఆ మీద బేగం, లక్ష్మి, అలివేలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# తిరువూరు తంగేళ్ల బీడుకు చెందిన రౌడీ షీటర్-బ్లాక్ మెయిలర్-హనీ ట్రాపర్ - మహిళ అరెస్ట్ - రిమాండ్

**మన మహతి న్యూస్ : ఫిబ్రవరి.3 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ**

తిరువూరు పట్టణంలో గతంలో కొంతమంది వీటిలోనూ నిర్ధాక్షణంగా చంపి కొంతకాలంగా రౌడీ షీటర్ గా కొనసాగుతూ పలువురును బ్లాక్మెయిల్.హనీ ట్యాపింగ్ చేస్తూ శనివారం రాత్రి తంగేళ్లబిడుకు చెందిన కనపర్తి రేణుకను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు తిరువూరు పట్టణ శివారులో గల తంగేళ్ల బీడు ఎన్టీఆర్ కాలనీ చెందిన బ్లాక్ మెయిలర్,హనీ ట్రాపర్,శనివారం కే మాధవరావు అనే ఒకవిటుడుకు అమ్మాయిల ఫోటోలను ఎరగా చూపించి తన ఇంటికి పిలిపించుకొని ఇంట్లోకి తీసుకువెళ్లి ఆ విటుడు ఆ విటురాలు తలుపులు వేసుకుని ఏకాంతములో ఉండగా ఈ హనీ ట్రాపర్ వేరొక వ్యక్తిని సహాయకుడిగా వించుకొని ఆ విటుడు మాధవరావు అనే వ్యక్తిని విశిక్షణారహితంగా కొట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి అతని చేతికి ఉన్న ఉంగరము మరియు 5000.రూపాయల నగదులను బలవంతంగా




లాక్కున్నట్లు అంతేకాకుండా అతనిపై పోలీస్ స్టేషన్లో రేప్ కేసు పెట్టి జైలుకు పంపిస్తానని అనేక విధాలుగా బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేసి ఆ విటుడు వద్ద నుండి భారీ మొత్తంలో అమౌంట్ ను డిమాండ్ చేసినట్లుగా ఆరోపణలు. ఈ కేసు విషయంపై సోమవారం విజయవాడ సిటీ పోలీస్ కమీషనర్ వి.రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు డిప్యూటీ పోలీస్ కమిషనర్ లక్ష్మీనారాయణ సూచనలతో తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు నేతృతంలో తిరువూరు సబ్ సబ్ ఇన్స్పెక్టర్లు సత్వర దర్యాప్తు నిర్వహించి ఆ నిందితులను ఈరోజు న్యాయస్థానంలో రిమైండర్ నేలతో హాజరపరచగా న్యాయస్థానం వారికి 15.రోజులు విధించినట్లుగా తిరువూరు పోలీస్ అధికారులు వెల్లడించారు. పూర్తి సమాచారంతో మరోచకలో

# నారాయణపేట మున్సిపాలిటీలో జనసేన పార్టీ అభ్యర్థులకు బీ ఫారం లు అందజేత

**మన మహతి న్యూస్ ప్రతినిధి సోమవారం.**

**నారాయణపేట జిల్లా** స్థానిక మున్సిపాలిటీలో రిటర్నింగ్ ఆఫీసర్స్ కి జనసేన పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు బీ -ఫారం జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి మరియు రాష్ట్ర ఆడ్ హాక్ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో 15 వ వార్డు నుండి వీర మహిళ రాగజ్యోతి 12 వ వార్డు నుండి అశోక్ యాదవ్ మరియు 4 వ వార్డు నుండి మేకల రామకృష్ణ కు బి-ఫారం లు అందజేసారు.



# జహీరాబాద్, నారాయణ్‌ఖేడ్ మున్సిపాలిటీల కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేత.

**సంగారెడ్డి, ఫిబ్రవరి 02,మన మహతి న్యూస్ :జహీరాబాద్,**

నారాయణ్‌ఖేడ్ మున్సిపాలిటీల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు సంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బీ-ఫారాలను అందజేశారు.

అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు మంగళ వారం చివరి తేదీ కావడంతో, సోమవారం కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి అజారుద్దీన్ సమక్షంలో జరిగింది.నారాయణ్‌ఖేడ్ మున్సిపాలిటీకి సంబంధించిన బీ-ఫారాలను ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌లకు డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అందజేశారు. అలాగే జహీరాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన బీ-ఫారాలను నియోజకవర్గ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్‌కు, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డికి ఆమె అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో



కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థులు ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి విజయం సాధించాలని




పిలుపునిచ్చారు.

# తిరువూరు పట్టణంలో 2-వ రోజు

## - శ్రీ వెంకటాచల స్వామి వారి కళ్యాణ ఉత్సవ తిరణాలు



**మన మహతి న్యూస్:ఫిబ్రవరి.3 తిరువూరు ప్రతినిధి : భ్రమరాంబ** తిరువూరు పట్టణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సవ తిరణాలు రెండవ రోజు కొనసాగుతూ ఉంది గుడిలో భక్తుల సందడితో తిరణాలకు వచ్చిన భక్తజనంతో కిటకిటలాడుతూ ఉంది గత రాత్రి పట్టణం లోని శ్రీ వెంకటాచల స్వామి వారి కళ్యాణం గత రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది.వేద పండితుల మంత్రోచ్చరణలు అశేష భక్త జన సందోహం మధ్య వైభవో పేతంగా జరిగింది.పరిసర ప్రాంత భక్తులు విచ్చేసి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.




# కీ.శే. వజ్జ రవీందర్ దశదినకర్మ పాల్గొన్న నాయకులు

## - అండగా ఉంటామని భరోసా ఇచ్చిన ఆదివాసీ సంఘాలు

**మన మహతి న్యూస్**

లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామానికి చెందిన కీ.శే. వజ్జ రవీందర్(ఏ ఎస్ ఐ) దశదిన కర్మ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుణెం శ్రీనివాస్, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం జిల్లా నాయకులు వర్ష లక్ష్మణ్, తొలెం వెంకటేశ్వర్లు, పాయం ప్రభాకర్, మడకం సాములు, తాటి రమేష్, పడిగ రామకృష్ణ, బొర్రా వెంకటేశ్వర్లు, లోతువాగు గ్రామ వార్డు సభ్యులు పూనం రాములు, మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, అఫ్సర్ ఖాన్, వామపక్ష పార్టీ నాయకులు అయబ్ ఖాన్, హసన్, చింత శ్రీను, తాటి తిరుమలేష్, కుంజా గోపి, వాసం లక్ష్మి, సూర్ణపాక శ్రీను, జజ్జర నగేష్, కల్తీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ల అభివృద్ధికి మొండిచేయి.

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ డి ఆర్ యు సి సి మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి విమర్శ

## - కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా విస్మరించారు..

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైల్వేల అభివృద్ధికి మొండిచేయి చూపారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డీఆర్‌యూసీసీ మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సామాన్య ప్రజలు, ఉద్యోగ ఉపాధి, విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను విస్మరించి సంపన్న వర్గాలకు అనుకూలంగా కేటాయింపులు చేయడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలకమైన మల్కనగిరి-- భద్రాచలం, మణుగూరు-- రామగుండం, కొవ్వూరు-- భద్రాచలం, కిరణ్‌డోల్-- కొత్తగూడెం రైల్వే లైన్లకు ఇప్పటికీ నిధులు కేటాయించకపోవడం ప్రజలను నిరాశకు గురిచేసిందని తెలిపారు. తెలంగాణ రైల్వే అభివృద్ధికి వెంటనే నిధులు కేటాయించి న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు



# కేటీపీఎస్ ఏడవ దశ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా హరిలాల్ నాయక్

## - సన్మానించిన తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాతిరామ్ నాయక్

**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని కొత్తగూడెం విద్యుత్ కేంద్రం ఏడవ దశ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా పదోన్నతి పొందిన బానోతు హరిలాల్ నాయక్‌ను తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ హాతిరామ్ నాయక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రాంజీ మాట్లాడుతూ, పాండురంగాపురం తండాకు చెందిన హరిలాల్ నాయక్ విద్యలో సాధించిన ప్రతిభతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని తండాల నుంచి పలువురు యువత వివిధ ఉద్యోగాల్లో స్థిరపడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ సంఘం మహిళా అధ్యక్షురాలు ధారావత్ పార్వతి, హరిలాల్ నాయక్ సతీమణి హేమలత, కుటుంబ సభ్యులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**మన మహతి న్యూస్ పాల్వంచ** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ను సోమవారం ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్దతిలో అమర్చుకోవాలని అన్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వర్టికల్స్ వారీగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాద నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం అక్కడ విధులలో ఉన్న సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ సతీష్,ఎస్సై సురేష్, టీజీఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి సహకారం అందిస్తాం



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి2 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ ఎల్పీవిప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేస్-1లో రూ.43 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్లతో పాటు రూ.4.50 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీకెమెరాలను స్థానిక మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్ల కాలంలో పద్మానగర్ ఫేస్-1కాలనీని మౌలిక వసతుల కల్పనలో ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.కాలనీ సంక్షేమ సంఘం నిరంతరం కాలనీ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తూ అభివృద్ధి పనుల్లో చురుగ్గా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని కాలనీ అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ రవి, ఎస్ఐ ఏ.వినోద్‌కుమార్, కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ప్రసాద్‌రావు, కిశోర్‌చారి, పప్పిరెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనాథ్, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నాతో పాటు నా భర్త ఫోన్లూ ట్యాప్ చేసినట్లుంది

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :** మాజీ మంత్రి కేటీఆర్ టార్గెట్‌గా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు చేశారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో సోమవారం మీడియాతో కవిత మాట్లాడారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎవరు నిలబడ్డ కారు గుర్తుపై ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారని ప్రస్తావించారు.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలా.చెడ్డ వాళ్లకి ఓటు వేయాలని కేటీఆర్ చెబుతున్నారా అని ప్రశ్నించారు. కేటీఆర్ మాటలు నియంతృత్వం, రాచరికపు పోకడలకు నిదర్శనమని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కులం కాదని.. గుణం చూసి ఓటేయాలని పిలుపునిచ్చారు. పైసలు కాదని.. పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు. మంచి అభ్యర్థులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ జాగృతి తరఫున మంచి అభ్యర్థులు ఫార్వర్డ్ బ్లాక్ గుర్తుపై పోటీ చేస్తున్నారని కవిత పేర్కొన్నారు.రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు..రేవంత్‌రెడ్డితో హరీశ్‌రావు కుమ్మక్కు అయి.. నాటకాలాడుతున్నారని కవిత విమర్శలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఫెయిర్‌గా విచారణ జరగాలని డిమాండ్ చేశారు.



బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్‌ని సిట్ విచారణకు పిలిచిందని ప్రస్తావించారు. ఈ కేసులో సిట్ విచారణకు పిలిస్తే ఎవరైనా పోక తప్పదని కవిత స్పష్టం చేశారు.బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం.. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మోదీ సర్కార్ అన్యాయం చేసిందని కవిత విమర్శలు చేశారు. హైదరాబాద్‌లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. గంజాయి ముఠా దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ ఫీజు సొంతంగా కట్టుకున్నారా..? ప్రభుత్వ సొమ్ముతో కట్టారా అని ప్రశ్నించారు.రేవంత్‌రెడ్డి ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ వెళ్లి ఎన్ని ఏంఓయూలు చేసుకున్నారని నిలదీశారు. ఫేక్ కంపెనీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకుందని ఆక్షేపించారు. కాంగ్రెస్ ఫేక్ ఎంఓయూలపై యువత దృష్టి పెట్టాలని సూచించారు. ఫేక్ ఏంఓయూలపై జాగృతి పోరాటం చేస్తుందని కవిత పేర్కొన్నారు.

## ఎంజీయూలో హాస్టల్ విద్యార్థుల ఆందోళన

**- భోజనంలో పురుగులు**

**-- నార్కట్‌పల్లి-నల్లగొండ రహదారిపై రాస్తారోకో**



**రామగిరి, ఫిబ్రవరి 02 :** నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్స్ మెస్‌లో అందించే భోజనంలో తరచుగా పురుగులు వస్తుండడాన్ని నిరసిస్తూ విద్యార్థులు సోమవారం వర్సిటీ ప్రధాన ద్వారం నార్కట్‌పల్లి-నల్లగొండ ప్రధాన రహదారిపై దర్నాకు ఉపక్రమించారు. భోజనంలో పురుగులు వస్తున్నాయని పలుమార్లు అధికా రుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ అల్వాల రవి, హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేశ్, హాస్టల్ వార్డెన్స్ విద్యార్థుల వద్దకు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నిత్యం ఇవే సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్యలు ఎందుకు పరిష్కరించరని విద్యార్థులు ప్రశ్నించారు.నార్కట్‌పల్లి పోలీసులు వచ్చినప్పటికీ తమ సమస్య పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి లేచేది లేదని విద్యార్థులు భీష్మించి కూర్చున్నారు. యూనివర్సిటీ హాజరు విషయంలో 75 శాతం ఉండాలని నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తున్న వీసీ, యూనివర్సిటీ విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతుంటే ఎందుకు సమస్యను పరిష్కరించారని ప్రశ్నించారు. విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ వీసీ బెదిరింపు దోరణితో వ్యవహరిస్తున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కోఠి కాల్పుల కేసు పోలీసులను తప్పుదోవ పట్టించిన నిందితులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2:** హైదరాబాద్‌లోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద జరిగిన కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనలో నిందితులు చాలా తెలివిగా వ్యవహరి ంచి.. పోలీసులనే తప్పుదోవ పట్టించేలా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. గత శనివారం ఉదయం బ్యాంక్ ఏటీఎంలో రూ.6 లక్షల నగదు డిపాజిట్ చేయడానికి వెళ్లిన రిన్షద్ అనే వ్యక్తిపై ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో రిన్షద్ కాలికి బుల్లెట్ తగలడంతో గాయపడ్డారు. అనంతరం దుండగులు.. బాధితుడి స్కూటీపైనే నగదుతో ఉడాయించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేపట్టారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా.. దుండగులు స్కూటీపై కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే నిందితులు ఘటన జరిగిన రోజంతా పలు ఆటోలు మారుతూ సిటీలోనే తిరుగుతూ టైంపాస్ చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ రోజు హైదరాబాద్ నుంచి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కాచిగూడ రైల్వే స్టేషన్ వద్ద స్కూటీని వదిలేసి, స్టేషన్ లోపలికి వెళ్లినట్లు నటించిన దుండగులు.. పోలీసులను తప్పుదోవ పట్టించారు. రైలు ఎక్కి పారిపోయారని ఊహించేలా దారి మళ్లించి ఉడాయించారు.కానీ.. నిందితులు రైల్వే స్టేషన్ లోపలికి వెళ్లకుండా సమీపంలోని ఓ డీమార్ట్ వద్ద దుస్తులు మార్చుకుని మరో వేషంలో బయటకు వచ్చినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో బయటపడింది. అక్కడి నుంచి ఆటో తీసుకుని చాంద్రాయణగుట్ట వైపు వెళ్లారు. ఘటన జరిగిన వెంటనే ట్రైన్‌లో వెళితే పట్టుబడతామని ఊహించిన నిందితులు.. ప్లాన్ మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఒకరోజు గడిచాక సిటీ వదిలి నార్త్ స్టేట్స్‌కు వెళ్లి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. నెట్‌వర్క్ డేటా, సీసీటీవీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. దుండగుల కాల్పుల్లో గాయపడిన బాధితుడు రిన్షద్.. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.




## కేంద్ర బడ్జెట్ కార్మికులు, ఉద్యోగుల పాలిట శాపం



**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 2:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ సామాన్యుడి ఆశలను నీరుగార్చిందని అఖిల భారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య, జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. ఈ బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా ఉందని, సామాన్యప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, నిరుద్యోగులు, పేద వర్గాలను విస్మరించిందని ఆయన ధ్వజమెత్తారు. కాకతీయ యూనివర్సిటీలోని టెక్నికల్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) ప్రకారం జీడీపీలో 6 శాతం నిధులు విద్యకు కేటాయించాల్సి ఉండగా, ఈ బడ్జెట్‌లో ఆ ఊసే లేదని, కేటాయించిన 1.39 లక్షల కోట్లు ఏ మూలకూ సరిపోవన్నారు.పైగా ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడం దారుణమన్నారు. ఆరోగ్య రంగానికి 1.06 లక్షల కోట్లు కేటాయించినా, నియంత్రణలేని ప్రైవేట్ హాస్పిటల్స్ వలన పేదలకు వైద్యం భారంగా మారిందని, వీటిని అరికట్టే చట్టపరమైన నిబంధనలు బడ్జెట్‌లో లేవన్నారు. దేశంలో లక్షలాది ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంపై స్పష్టత లేదన్నారు. 8వ వేతన సంఘం రిపోర్ట్, పాత పెన్షన్ (ఓపీఎస్) పునరుద్ధరణ, ఆదాయం పన్ను పరిమితి పెంచటం వంటి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గాలికొదిలేసిందని, కార్మిక చట్టాల సవరణ ద్వారా హక్కులను హరించి, ఈ బడ్జెట్ పూర్తిగా 'యాంటీ వర్కర్ -- యాంటీ ఎంప్లాయి' ధోరణిలో రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.నిర్మల సీతారామన్ ప్రసంగంలో దేశాభివృద్ధి మాటలు బాగున్నా, వాస్తవానికి ఈ బడ్జెట్ పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచేలా ఉందన్నారు. ఇది కేవలం ధనికుల కోసమే రూపొందించబడిందని శ్రీనివాస్ అన్నారు. సమావేశంలో కార్యదర్శి నలుబోల రాము, వి.నందయ్య, మెట్టు రవి, వై.బాబు, వై. రవికుమార్, ప్రేమసాగర్ పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు దోషులను జైలుకు పంపాలి

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 2 :** ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. సిట్ విచారణ త్వరలోనే పూర్తి కావాలని, దోషులను జైలుకు పంపాలని కోరారు. తప్పు చేసినవారు కొడుకైనా, కూతురైనా జైలుకు పంపుతానని.. 2014 జూన్‌లో మాజీ సీఎం కేసీఆర్ శాసనసభలో మాట్లాడారని ప్రస్తావించారు రఘునందన్. ఆ మాటలు.. కేసీఆర్‌కు కూడా వర్తిస్తాయని స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో రఘునందన్ రావు పాల్గొని ప్రసంగించారు.గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర లేదు..గజ్వేల్ అభివృద్ధిలో కాంగ్రెస్ సర్కార్ పాత్ర ఏమీ లేదని బీజేపీ ఎంపీ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ తాను పోటీచేసిన గజ్వేల్‌కు 'గడ' అని పేరు పెట్టారని.. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు 'కుడ' అని పేరుపెట్టారు తప్ప.. ఆ నియోజకవర్గాల ఆర్థిక స్థితిగతుల్లో ఎలాంటి మార్పులూ లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధికి నోచుకోలేదని, రెండేళ్లుగా సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌కు మూడు హై స్పీడ్ రైళ్లు..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను విమర్శించే మూర్ఖులంతా అంధులేనని ఎంపీ రఘునందన్ విమర్శించారు. 'కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని ఒక్కొకరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి ఒక్కొక్కరు ఒక తీరుగా వ్యాఖ్యానిస్తున్నారు. బడ్జెట్‌పై ఒక దిక్కు కేటీఆర్.. ఇంకో దిక్కు హరీశ్‌రావు, కవిత మాట్లాడుతున్నారు. కేంద్ర బడ్జెట్‌లో దక్షిణ భారతదేశానికి 7 హైస్పీడ్ రైళ్లు కేటాయిస్తే అందులో హైదరాబాద్‌కు మూడు హైస్పీడ్ రైళ్లు కేటాయించడం జరిగింది. ఈ విషయం.. బావబామ్మర్దులకు కనిపించడం లేదా? గత బడ్జెట్ కంటే రైల్వే రంగానికి ఈసారి 15 శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు సున్నా అని చెబుతున్నరాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఓసారి బడ్జెట్‌ను పరిశీలించాలి. గతంలో కంటే ఈసారి రూ.1300 కోట్లు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేటాయించారు' అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.



## రాజ్యాంగాన్ని కాలరాస్తున్న కాంగ్రెస్



**హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాజకీయంగా వేధింపులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తున్నదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నిరంతరం తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటారని అన్నారు. దొంగతనంగా రాత్రికి రాత్రి పోలీసులు కేసీఆర్ నివాసం నందినగర్ ఇంటి గోడకు నోటీస్ అంటించారని విమర్శించారు.కనీసం సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ పాటించకుండా నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయిని తగ్గించలేరని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పదేండ్లు అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపిన అపర భగీరథుడు కేసీఆర్ అని, అలాంటి వ్యక్తిని సిట్ పేరిట విచారణ చేయడం సరికాదన్నారు. విచారణ పేరుతో పోలీసులు హైదరాబాద్ నగరాన్ని అష్టదిగ్బంధనం చేశారని, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని వేధింపులకు పాల్పడినా ప్రజల పక్షాన పోరాటాలు కొనసాగిస్తునే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపడుతామని అన్నారు. పాలన చేతకాక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ఇలాంటి డైవర్షన్ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేండ్లలో డైవర్షన్లు నిత్యకృత్యంగా మారాయని చెప్పారు.

## భాగ్యనగరంపై 'సీత' కన్నుపద్దు ప్రసంగంలో ఎక్కడా వినిపించని హైదరాబాద్

**హైదరాబాద్ :** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నగరానికి నిరాశే ఎదురైంది. మహానగరం రూపు రేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనలు పంపగా, వాటిలో ఏ ఒక్క దానికి కూడా భరోసా ఇవ్వలేదు. ఒక్క హైస్పీడ్ రైల్ కారిడార్ల అంశంలో తప్ప, ఆ గంటన్నర ప్రసంగంలో మరెక్కడా హైదరాబాద్ పేరు కనిపించలేదు, వినిపించ లేదు.రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం : మూసీ పునరుజ్జీవ కార్యక్రమం, ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్), మెట్రో రెండో దశ ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులు హైదరాబాద్ అభివృద్ధికి చాలా కీలకమైనవి. కానీ వాటిని పూర్తి చేయడానికి రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ ఎన్నోసార్లు కేంద్రానికి లేఖ రాసిందని, వాటి ప్రస్తావన లేకుండానే బడ్జెట్ రూపుదిద్దుకోవడం నిరాశకు గురి చేసిందని ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర పద్దులో మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసినప్పటికీ రాష్ట్రానికి ప్రయోజనం కలిగే ప్రకటనలు లేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, ఆర్ఆర్ఆర్, గ్రీన్? ఫీల్డ్ రేడియల్ రోడ్లు తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని పలు సంస్థల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మూసీకి మద్దతు తప్పనిసరి : ఈ మహానగరంలో ఉన్న మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేయడం చాలా అత్యవసరం. కేంద్ర ప్రభుత్వ సిఫార్సులో మొదటి దశ పనులకు రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రాథమికంగా అంగీకారం తెలిపినప్పటికీ, మిగిలిన దశలు పూర్తవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిందే.పన్ను మినహాయింపుతో పెరుగుతున్న డిమాండ్? : బడ్జెట్‌లో డేటా సెంటర్లకు ప్రకటించిన పన్ను రాయితీలతో నగరానికి మరిన్ని కేంద్రాలు వచ్చే అవకాశముందని నిర్మాణ సంస్థల అంచనా. హైదరాబాద్?లో ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూర్ తదితర సంస్థలు డేటా సెంటర్లను కల్గి ఉన్నాయి. టాక్స్ మినహాయింపుతో ఈ రంగంలో పెట్టుబడుల రాకతో ఉపాధి అవకాశాలతో పాటు గృహాలకు డిమాండ్? పెరుగుతుందని జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా సీఈవో కార్తీక్‌రెడ్డి తెలిపారు.



## సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్ ఆ పిటిషన్ తిరస్కరణ

**హైదరాబాద్ :** సోషల్ మీడియాలో చేస్తున్న రాజకీయ పోస్టులపై గతంలో తెలం గాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వివిధ ప్రాంతాల్లో పలు వురుపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ విషయం తెలంగాణ హైకోర్టుకు చేరింది. పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. రాజకీయ విమర్శలు చేసినంత , క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేదంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన తెలంగాణ సర్కార్‌కు తాజాగా చుక్కెదురైంది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది.ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. సంబంధం లేని వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా పరిణామంతో ఇలాంటి ధోరణికి చెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా విమర్శలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడితే.. వారి భావప్రకటన స్వేచ్ఛను హరించినట్లేనని అంటున్నారు.హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు..సోషల్ మీడియాలో రాజకీయ నాయకులను విమర్శిస్తే ఐపీసీ/ బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకూడదు. దీనికి సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలి.బాధితులతో సంబంధం లేని థర్డ్ పార్టీ వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం చట్టవిరుద్ధం. వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. కేవలం విమర్శలకే అరెస్టులకు పాల్పడటం సరికాదు.పరువు నష్టానికి సంబంధించిన ఫిర్యాదులపై.. పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. బాధితులను మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాల్సిందిగా సూచించాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాల ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకోవాలి.ప్రతి సందర్భంలోనూ యాంత్రికంగా అరెస్టులు చేయకూడదు. దీనికి సంబంధించి అర్నేష్ కుమార్ వర్సెస్ బిహార్ కేసులో.. సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక పాటించాలి.



# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

**ఢిల్లీ, ఫిబ్రవరి 2 :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త నల్లబాలుపై రాష్ట్ర హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీం న్యాయస్థానం డిస్మిస్ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్త నల్లబాలు పోస్టులు పెట్టారని పోలీసులు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఈ కేసుపై గతంలో విచారణ



చేపట్టిన రాష్ట్ర హైకోర్టు.. సదరు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ పలు మార్గదర్శకాలను జారీ చేసింది. సోషల్ మీడియా పోస్టులపై మెకానికల్‌గా కేసులు నమోదు చేయొద్దని పోలీసులకు సూచించింది. ఈ మార్గదర్శకాలు ఇబ్బందికరంగా ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా గతంలో ప్రస్తావించారు. ఈ కేసును తాజాగా విచారించిన సుప్రీం న్యాయస్థానం.. హైకోర్టు తీర్పును అభినందిస్తున్నామని, మార్గదర్శకాలు ఇవ్వడంలో తప్పేమీలేదని స్పష్టం చేసింది.

# ప్రతీసారి నిర్మలమ్మ 'బడ్జెట్ చీరల'పై చర్చ పురుషులైతే ఏం చేస్తారు కేంద్రమంత్రి తీవ్ర అసహనం

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆదివారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. చేతితో నేసిన తమిళనాడు కాంచీపురం సిల్క్ చీర కట్టుకుని సభకు వచ్చిన నిర్మలమ్మ.. బడ్జెట్?ను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలోనే బడ్జెట్ ప్రసంగం సమయంలో తన వస్త్రధారణపై మీడియా, సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న రకరకాల చర్చలపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రతీ సంవత్సరం బడ్జెట్‌ను పక్కన పెట్టి.. తన చీరలపైనే అందరికీ ఆసక్తి కలగడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. వరుసగా 9వ ఏడాది బడ్జెట్‌ను ప్రవేశపెట్టి సరికొత్త రికార్డును సృష్టించిన నిర్మలా సీతారామన్.. తన చీరకట్టు గురించి జరుగుతున్న చర్చను తప్పుబట్టారు. ఇలా చేయడం మహిళా నేతల పట్ల ఉన్న లింగ వివక్షను చూపిస్తోందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళల పనితీరు కంటే వారు కట్టుకునే చీరలు, వస్త్రధారణపై ఇలాంటి అవసర వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వృత్తిపరంగా మహిళలకు సమాన గౌరవం దక్కాలని ఆమె పిలుపునిచ్చారు. ఇక నుంచి తనకు ఇష్టం ఉన్న దుస్తులను



ధరిస్తానని ఆమె తేల్చి చెప్పారు. ఏటా కేంద్ర బడ్జెట్ సమయంలో తాను ఏ రకమైన చీర ధరిస్తాను అనే ప్రశ్న తనపై తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని.. అదే ఒక పురుషుడు కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉంటే.. వారిని ఎప్పుడైనా ఇలాంటి ప్రశ్న అడిగారా.. మగవారి బట్టల గురించి కూడా ఇలాగే మాట్లాడుకునేవారా అని ప్రశ్నించారు. మగవారిని అడగరు కానీ.., మహిళల విషయంలో మాత్రం ఇది బడ్జెట్ సబ్జెక్టుగా మారిపోతోందని ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వృత్తిపరంగా మహిళలను కూడా పురుషులతో సమానంగా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తాను మహిళను కాబట్టి తనకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని తాను కోరనని.. తన పనిలో తనకు ఉన్న ప్రతిభను చూపిస్తానని పేర్కొన్నారు. ఒక పురుషుడిని ఎలా గౌరవిస్తారో.. తనను కూడా అలాగే గౌరవించండి అని.. అప్పుడే నిజమైన సమానత్వం వస్తుందని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ఈ ఏడాది బడ్జెట్ సందర్భంగా కాంచీపురం చేనేత పట్టు చీరను ధరించిన నిర్మలా సీతారామన్.. సాంప్రదాయ ఎరుపు రంగు బహీ ఖాతా స్టైల్ పౌచ్‌లో డిజిటల్ బడ్జెట్ పత్రాలను లోక్‌సభకు తీసుకువచ్చారు. మరోవైపు.. తాజాగా ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా ఆమె వరుసగా 9 సార్లు బడ్జెట్ సమర్పించిన తొలి ఆర్థిక శాఖ మంత్రిగా రికార్డు సృష్టించారు.

# 700 కోట్ల అక్రమాస్తుల కేసు నిందితుడు బిక్రం సింగ్ మజితియాకు బెయిల్‌

**పంజాబ్:** దాదాపు రూ.700 కోట్ల అక్రమాస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న శిరోమణి అకాలీదల్ నేత బిక్రం సింగ్ మజితియాకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం సోమవారం బెయిల్‌పై ఆదేశాలు జారీ చేసింది. కేసు పూర్వాపరాలు, విచారణ తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు సుప్రీం పేర్కొంది. నిందితుడు ఏడు నెలలుగా జైల్లోనే ఉన్నాడని, అక్రమాస్తులు కలిగి ఉన్న సమయం 2007-2017 అని, ఎఫ్ఐఆర్ నమోదైంది 2025లో అని.. అందువల్ల 2025 నాటి పీసీ యాక్ట్ ప్రకారం బెయిల్ ఇస్తున్నామని కోర్టు చెప్పింది. అక్రమాస్తుల కేసుకు సంబంధించి బిక్రం సింగ్‌పై సిట్ 2025 జూన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ వెంటనే అతడిని అమృత్ సర్‌లోని తన ఇంటి నుంచి పంజాబ్ విజిలెన్స్ బ్యూరో (వీబీ)కి చెందిన పోలీసులు అరెస్టు చేశారు. అప్పటినుంచి అతడు న్యూ నభా జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. దీంతో బిక్రం సింగ్.. పంజాబ్, హరియాణా హైకోర్టులో గతంలోనే బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఈ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. తర్వాత అతడు సుప్రీంకోర్టును ఆశ్రయించగా బెయిల్ మంజూరు చేసింది. మరోవైపు ఈ కేసులో సప్లిమెంటరీ ఫైల్స్‌తోకలిపి 40,000 పేజీల చార్జిషీటు దాఖలు చేశారు. పంజాబ్‌కు చెందిన మజితియా శిరోమణి అకాలిదల్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి, క్యాబినెట్ మంత్రిగా కూడా పని చేశారు. ఈ సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణలొచ్చాయి. 2007-2017 మధ్య కాలంలో ఆయన, అతడి భార్య కలిపి వందల కోట్ల అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణలు రావడంతో పంజాబ్ విజిలెన్స్ రంగంలోకి దిగి విచారణ జరుపుతోంది.




# ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంలోని అంశాన్ని ప్రస్తావించిన రాహుల్.. రాజ్‌నాథ్, అమిత్‌షా అభ్యంతరం

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సోమవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డోక్లామ్ అంశాన్ని ప్రస్తావించడంతో గందరగోళం నెలకుంది. ఆర్మీ మాజీ చీఫ్ ముకుంద్ నరవాణే రాసిన పుస్తకంలోని ఓ వ్యాక్యాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చెప్పిన పుస్తకం ఎక్కడుంది అని స్పీకర్ ప్రశ్నించారు. రూల్స్ అతిక్రమించవద్దని, పుస్తకం ప్రామాణికత చెప్పాలని పేర్కొన్నారు. సభలో పేపర్ కటింగ్స్, ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శించడం నిషేధమని స్పీకర్ వ్యాఖ్యానించారు. సబ్జెక్ట్ మాట్లాడాలంటూ రాహుల్ గాంధీ మైక్ కట్ చేయడంతో కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు తమ సీట్ల నుంచి లేచి నిరసన తెలిపారు. కేంద్రం నుంచి ఏదో ఒక సమాధానం వస్తుందనే తాను ఈ అంశాన్ని ప్రస్తావించనని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకం ప్రామాణికత ఏంటో చెప్పాలని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ పుస్తకాన్ని విడుదల చేయకుండా అడ్డుకున్నారని



రాహుల్ గాంధీ ఆరోపించారు. దీంతో స్పీకర్, రాహుల్ గాంధీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ మాత్రం 'వారిని అంతగా భయపెడుతున్నది అందులో ఏముంది? ఒకవేళ భయపడకపోతే, నన్ను చదవడానికి అనుమతించాలి' అన్నారు. రాహుల్ మాట్లాడుతుండగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకున్నారు. ' లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు (రాహుల్ గాంధీ) ఉటంకిస్తున్న పుస్తకాన్ని సభ ముందు ఉంచాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే ఆయన ప్రస్తావిస్తున్న ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు' అని అన్నారు. అయితే, సభలో పేపర్లు, పుస్తకాలు చదవద్దు అంటూ అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రతిపక్ష పార్టీ ఎంపీలు గళమెత్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. 'చైనాకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైంది.. లోక్‌సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడటానికి అనుమతించాలి' అని కోరారు. రాహుల్ గాంధీ పదేపదే 'చైనీస్ ట్యాంకులు' అనే పదాన్ని పలకడాన్ని సభలోని దాదాపు ప్రతి బీజేపీ నాయకుడు వ్యతిరేకించారు.


# పాకిస్తాన్ నుంచి వచ్చిన దళితులకు ఇండ్లు ఇవ్వాల్సిందే

**న్యూఢిల్లీ:** పాకిస్తాన్ నుంచి వలస వచ్చి, ఇక్కడే ఉండిపోయిన హిందూ దళితులకు ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పాకిస్తాన్ నుంచి కొంతకాలం క్రితం వలస వచ్చిన దళిత హిందువులు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ముఖ్యంగా మజ్నూ కా తిలా ప్రాంతంలోని, సిగ్నేచర్ బ్రిడ్జి వద్ద ఎక్కువగా నివసిస్తున్నారు. అయితే, వీరి నివాసాలను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఆక్రమణల పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తుండటంతో నిత్యం భయంతో బతుకుతున్నారు. ఈ నేపథ్యంలో వీరికి భారత ప్రభుత్వం పౌరసత్వం కల్పించడంతోపాటు, ఇండ్లు మంజూరు చేసేలా ఆదేశించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన కోర్టు తాజాగా కీలక ఆదేశాలిచ్చింది. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎన్ కోటేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం ఈ వ్యాఖ్యలు చేసింది. పాక్ నుంచి వచ్చిన హిందూ దళితులకు కేవలం భారత పౌరసత్వం ఇస్తే సరిపోదని, గౌరవంగా బతికేలా ఇండ్లు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే, ఇతర పునరావాస చర్యలకు కూడా కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి నాలుగు వారాల్లోగా సమాధానం తెలపాలని సూచించింది. అలాగే, ఆక్రమణల తొలగింపు లేదా అభివృద్ధి పనుల కోసం నివాసాల్ని తొలగిస్తే దళితులు ఇబ్బంది పడతారని కోర్టు అభిప్రాయపడింది. వీరి నివాసాల తొలగింపును ఆపేయాలని సూచించింది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 250 కుటుంబాలు పాక్ నుంచి వచ్చి జీవిస్తున్నాయి. దాదాపు వెయ్యి మంది వరకు దళితులు ఉంటారని అంచనా. కొన్నేళ్లుగా ఉంటున్న వీరికి సరైన జీవన భద్రత లేకుండా పోయింది.



# 'మహా డిప్యూటీ సీఎం పదవి వెనుక బీజేపీ 'మాస్టర్ మైండ్'- అజిత్ మరణం తర్వాత సునేత్ర ప్రమాణం రెండో షాక్'

**మహారాష్ట్ర :** దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్రా పవార్‌ను హుటాహుటిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా చేయడంపై శివసేన (ఉద్ధవ్) పత్రిక 'సామ్నా' సంచలన ఎడిటోరియల్‌ను ప్రచురించింది. అనూహ్య పరిణామం వెనుక పలువురు బీజేపీ అగ్రనేతల పాత్ర ఉందని సామ్నా ఆరోపించింది. అజిత్ పవార్ చితాగ్ని చల్లారక ముందే, సునేత్రా పవార్‌ను ముంబయికి పిలిపించి ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారని తెలిపింది. అజిత్ పవార్ విమాన ప్రమాదం అనేది మొదటి షాక్ కాగా, అకస్మాత్తుగా సునేత్రా పవార్ డిప్యూటీ సీఎం కావడం రెండో షాక్ అని పేర్కొంది. సునేత్రను డిప్యూటీ సీఎంగా చేయాలనే నిర్ణయం వెనుక కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌ల ప్రధాన పాత్ర ఉందని సామ్నా ఆరోపించింది. వ్యక్తిగత పాలనా అనుభవం వల్ల సునేత్రా పవార్‌కు డిప్యూటీ సీఎం పదవి లభించలేదని, కేవలం బీజేపీ అగ్రనేతల రాజకీయ యుక్తుల్లో భాగంగానే ఇదంతా జరిగిందని ఎడిటోరియల్‌లో ప్రస్తావించారు. మహారాష్ట్ర తొలి మహిళా డిప్యూటీ సీఎం నియామకంపై రాష్ట్ర ప్రజల్లో మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయని సామ్నా తెలిపింది. ఒక మహిళా నాయకురాలికి ఈ పదవి లభించడంపై కొందరు హర్షం వ్యక్తం చేస్తుంటే, రాజకీయ సమీకరణాల్లో భాగంగానే సునేత్రా పవార్‌కు ఈ ఛాన్స్ ఇచ్చారని ఇంకొందరు అనుకుంటున్నారని పేర్కొంది. ఇంతకీ అజిత్ పవార్ సతీమణికి ఈ అవకాశాన్ని ఎవరు ఇప్పించారు అనే ప్రశ్న కూడా యావత్ మహారాష్ట్ర ప్రజానీకం ఎదుట నిలిచి ఉందని తెలిపింది. బంధువులకు చెప్పకుండానే ప్రమాణం చేశారా?'సునేత్రా పవార్‌కు డిప్యూటీ సీఎం పదవి లభించబోతోంది అనే సమాచారం చివరి నిమిషం దాకా తమకూ తెలియదని ఎన్‌సీపీ(ఎస్‌పీ) అగ్రనేతలు శరద్ పవార్, సుప్రియా సూలే అంటున్నారు. అజిత్ పవార్ ఎన్‌సీపీని



ఇప్పుడు ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారే లాంటి నేతలు నడిపిస్తున్నారని వారు చెబుతున్నారు. రాజకీయ పార్టీలు వేర్వేరు అయినా శరద్ పవార్, అజిత్ పవార్ కుటుంబాలకు బంధుత్వం ఉంది. కనీసం తన సమీప బంధువుల్లోనూ ఎవరికీ చెప్పకుండానే ముంబయికి వచ్చి సునేత్రా పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారా? ఇలాంటి తుచ్ఛ రాజకీయాలను బీజేపీ అగ్రనేతలే చేయిస్తుంటారు. శరద్ పవార్, సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలను బట్టి, ఉద్దేశపూర్వకంగానే బంధువులకు సమాచారాన్ని ఇవ్వకుండా సునేత్రా పవార్, ఆమె ఇద్దరు కుమారులు ముంబయిలోని రాజ్ భవన్‌కు వచ్చి ప్రమాణ స్వీకారం చేసి ఉంటారు. రాజకీయాల్లో విలువలు దారుణంగా పతనమైన తీరుకు ఈ పరిణామం ఒక నిదర్శనం' అని సామ్నా కథనంలో ప్రస్తావించారు. సూతక కాలం గడవక ముందే ప్రమాణం చేశారెందుకు?'కుటుంబీకులు ఎవరైనా చనిపోతే కనీసం 13 రోజుల పాటు సూతక కాలాన్ని పాటించాలి అనేది హిందువుల విశ్వాసం. కానీ ఇందుకు పూర్తి విరుద్ధంగా భర్త అజిత్ పవార్ చనిపోయిన మరుసటి రోజే సునేత్రా పవార్ ముంబయికి వెళ్లి డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. అది కూడా సమీప బంధువులకు చెప్పకుండా. సనాతన ధర్మం గురించి నిత్యం మాట్లాడే బీజేపీతో అజిత్ పవార్ ఎన్‌సీపీ పార్టీ పొత్తు పెట్టుకుంది. మరి కనీసం సూతక కాల నియమాన్ని పాటించకుంటే ఎలా? ఇది హిందుత్వ విశ్వాసాలకు విరుద్ధమైన చర్య' అని సామ్నా ఎడిటోరియల్‌లో ప్రశ్నను సంధించారు.' పటేల్' పార్టీగా ఎన్‌సీపీ మారకుండా అడ్డుకునేందుకే ఈ ప్లాన్'అజిత్ పవార్ చనిపోయాక ఎన్‌సీపీ పగ్గాలను సునేత్రా పవార్ చేపట్టారని ఆ పార్టీ నేత హసన్ ముష్రిఫ్ అంటున్నారు. ఇకపై ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ శ్రేణులంతా ఆమె సారథ్యంలోనే పనిచేస్తారని ముష్రిఫ్ చెబుతున్నారు. ఇదంతా వినడానికి బాగానే ఉన్నప్పటికీ, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారంపై సునేత్రా పవార్ ఎన్‌సీపీలోనూ ఎవ్వరికీ ఎందుకు సమాచారాన్ని ఇవ్వలేదు అనేది తెలియరావడం లేదు. సూతక కాలం పూర్తి కాక ముందే ఆమె ప్రమాణ స్వీకారం చేయాల్సిన అవసరం ఏమొచ్చింది ? బహుశా ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారే లాంటి నేతలు ఎన్‌సీపీపై పట్టును సాధించకుండా అడ్డుకునేందుకే సునేత్రా పవార్ ఇలా చేసి ఉంటారని అనిపిస్తోంది. ఈ ఏడాది జిల్లా పరిషత్ ఎన్నికలు ముగిసిన వెంటనే తన పార్టీని శరద్ పవార్ ఎన్‌సీపీలో కలిపేయాలని అజిత్ పవార్ భావించారు. కానీ ఈ విలీన ప్రతిపాదన అజిత్ పవార్ ఎన్‌సీపీ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారేలకు ఇష్టం లేదు. మొత్తం మీద జిల్లా పరిషత్ ఎన్నికల కంటే ముందే అజిత్ చనిపోయారు. ఈనేపథ్యంలో 'పవార్ - పటేల్' పార్టీ (ఎన్‌సీపీ) కాస్తా, 'పటేల్' పార్టీగా మారకుండా అడ్డుకునేందుకు, అమిత్‌షా, దేవేంద్ర ఫడ్నవిస్ లాంటి బీజేపీ అగ్రనేతలు చొరవ చూపి సునేత్రతో డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేయించి ఉంటారు' అని సామ్నా విశ్లేషించింది.

# బంగ్లాదేశ్‌లో బందీగా ఉన్న ఏపీ మత్స్యకారుల విడుదల

**అమరావతి :** సరిహద్దు దాటారనే ఆరోపణలతో గత ఆరు నెలలుగా బంగ్లాదేశ్ జైలులో ఉన్న ఏపీ మత్స్యకారులు విడుదలై సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు. గత అక్టోబర్‌లో తొమ్మిది మంది మత్స్యకారులు వేటకు వెళ్లి బంగ్లాదేశ్ సరిహద్దు దాటారు. దీంతో అక్కడి నేవీ అధికారులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి బాగర్‌హాట్ జైలుకు పంపారు. బాధిత కుటుంబ సభ్యుల వినతుల మేరకు భారత దౌత్య అధికారులు బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదిపులు జరిపారు. ఎట్టకేలాగు ఇరుదేశాల అధికారుల సంప్రదింపుల అనంతరం ఇండియన్ కోస్ట్‌గార్డ్ పర్యవేక్షణలో మత్స్య కారులను విశాఖకు తరలించి స్థానిక పోలీసులకు అప్పగించారు. బంగ్లా బందీలో మత్స్యకారులను విడిపించినందుకు భారత ప్రభుత్వానికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# ఉపాధి హామీ చట్టంలో ఉపాధికి గ్యారంటీ- కొత్త చట్టంలో అధికార కేంద్రీకరణకు గ్యారంటీ:

**న్యూఢిల్లీ:** మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఏ) ఉపాధికి గ్యారంటీ ఇస్తే, దాని స్థానంలో మోదీ సర్కారు తెచ్చిన కొత్త చట్టం అధికార కేంద్రీకరణకే గ్యారంటీ ఇస్తోందని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఉపాధి హామీ చట్టం లక్ష్యాలకు తూట్లు పొడిచేలా 'వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ చట్టం- 2025' ఉందని ఆయన ఆరోపించారు. నేటికి (ఫిబ్రవరి 2) సరిగ్గా 20 ఏళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా బద్నాపల్లి గ్రామంలో ప్రారంభమైన ఉపాధిహామీ పథకం విప్లవాత్మకమైందన్నారు. తొలి ఉపాధి హామీ కార్డును ఆ ఊరికి చెందిన దళిత మహిళ చీమల పెద్దక్క అందుకుందని జైరాం రమేశ్ తెలిపారు. ఈమేరకు సోమవారం



ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. పని దినాల కేటాయింపు కేంద్రం చేతిలోకి'ఇకపై దేశంలోని ఏయే జిల్లాలకు ఎన్నెన్ని ఉపాధి హామీ పని దినాలను కేటాయించాలి అనేది ఢిల్లీలోని మోదీ సర్కారే డిసైడ్ చేస్తుంది. ప్రజల డిమాండ్‌ను, అవసరాలను ఈ సర్కారు పట్టించుకోదు. కేవలం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా పనిదినాలను కల్పిస్తారు. వ్యవసాయ సీజన్‌లోని దాదాపు రెండు నెలల పాటు ఈ స్కీం అమల్లో ఉండదు. ఇది ఎంతోమంది గ్రామీణ నిరుపేదలకు బ్యాడ్ పనులు చేసినా, న్యాయమైన వేతనాలను అడిగి తీసుకునే పరిస్థితి ఉండదు. ఇకపై ఉపాధి హామీ పథకంలో గ్రామ పంచాయతీల పాత్ర కూడా ఉండదు. నేరుగా మోదీ సర్కారే అన్నీ నిర్ణయిస్తుంది. రాష్ట్రాలు ఇక నుంచి ఈ పథకం ఖర్చుల్లోని 40 శాతం భాగాన్ని భరించాల్సి ఉంటుంది. చాలా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి బాగా లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ 40 శాతం నిధులను ఇవ్వడం ఆపేసే ముప్పు సైతం ఉంది' అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com